Literacy for a Billion

Movie: Chilaka Pachcha Kapuram
Year: 1995

Song: Koyilamma Konalona
Lyricist: Sahithi

రావే రావే అత్తా
ఇల్లైదే సవత్తా
ఏమైతేనే అత్తా
అసలే నాకు కొత్తా
పోని ఇప్పుడే ఏమయ్యిందిలే
ముందు వున్నదీ ముసళ్ళ పండగే
మల్లే మొగ్గలన్ని పక్క ంద దింపుతే
ఇంక తెల్లవార్లు కొక్కరొక్కో
కోయిలమ్మ కోనలోన
మల్లే పూసింది
జాబిలమ్మ తోటలోన
జాజే  రిసింది
హే హే హే వెన్నల్లో
గోదారమ్మ పైటేవేసింది
ఆ ఆ ఆ కన్నుల్లో
తొలి సిగ్గమ్మ తొంగేచూసింది
మంచి గంధమే
పూయరే అమ్మలాల
కన్నే గాజులే వేయరే కొమ్మలాల
దిష్టి చుక్కనే పెట్టరే భామలాల
తీపి తి ్మరే చుట్టరే లేవలాల
కోయిలమ్మ కోనలోన
మల్లే పూసింది
జాబిలమ్మ తోటలోన
జాజే  రిసింది
అబ్బో చిలకమ్మకింత సిగ్గా
మందార పూల మొగ్గా
కందేను చూడు ఆ బుగ్గా
చక్కా
చక్కాని ముద్దు
గుమ్మా

ఆ కొండపల్లి
బొమ్మా
ముత్యాల పల్ల
దానిమ్మా
పిల్ల న వ్వందంటే
ఎన్నెలచ్చినట్టే
గుచ్చి చూసిందంటే
పిచ్చి పట్టినట్టే
బొట్టు పెట్టిందంటే
పొద్దు పొడిచినట్టే
అ కుప్పు ముడిచిదంటే
కొంప మునిగినట్టే
ఆ బ్రహ్మ వేవేల
అందాలు చందాలు
కలబోసి చేశాడు
ఈ యింతి పూబంతినీ
కోయిలమ్మ కోనలోన
మల్లే పూసింది
జాబిలమ్మ తోటలోన
జాజే  రిసింది
ఆ ఆ ఆ వెన్నల్లో
గోదారమ్మ పైటేవేసింది
కన్నుల్లో తొలి సింగమ్మ
తొంగేచూసింది
హే హె హె హె హె
హే హె హె హె హె
అల్లో నేరేల్లవంటి కళ్ళు
లే జుంటి తేనే తిల్లు
ఈ చిన్నదాని కౌగిళ్ళు
అమ్మో
బంగారమంటి

PlanetRead

Literacy for a Billion

ఒళ్ళు
చూస్తేనే గుండే
చెల్లు
నోరూరిపోయే
ము ్వళ్ళు
పిట్ట కూతపట్టే
పైట కన్నుకొట్టే
నడుము పాకంకొచ్చే
పరువం పంటపండే
ముద్దు మూటకట్టే
ఎ మూట గూట్లో పెట్టే
ఏలే మొగుడే వస్తే
మూట గొల్లైనట్టే
వయ్యారి ఒళ్ళోని
వడ్డానమైపోయి
వరహాల వయసంత
దోచేటి వరుడెవ్వడో ఓ ఓ ఓ
కోయిలమ్మ కోనలోన

మల్లే పూసింది
జాబిలమ్మ తోటలోన
జాజే  రిసింది
అ హా హ వెన్నల్లో
గోదారమ్మ పైటేవేసిందీ
కన్నుల్లో తొలి సిగ్గమ్మ
తొంగేచూసింది

మంచి గంధమే
పూయరే అమ్మలాల
కన్నే గాజులే వేయరే కొమ్మలాల
దిష్టి చుక్కనే పెట్టరే భామలాల
తీపి తి ్మరే చుట్టరే లేవలాల

కోయిలమ్మ కోణలోన
మల్లే పూసింది
జాబిలమ్మ తోటలోన
జాజే  రిసింది

*Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.*

*PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.*